ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 08.02.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సేంద్రియ ఆహార ఉత్పత్తుల వినియోగంతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
2. కాంగ్రెస్, బీజేపీ నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలు గెలిచినా కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తేవడంలో పూర్తిగా విఫలం అయ్యారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు విమర్శించారు.
3. ఆర్థిక అవరోధాలు ఉన్నా ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తున్నదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.
4. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ లో పర్యటిస్తారు.

**ఖమ్మం-తుమ్మల**

సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహార ఉత్పత్తుల వినియోగం ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈరోజు ఖమ్మం సమీకృత మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మెగా ఆర్గానిక్ మేళాను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా పండించిన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా మార్కెట్ కి తీసుకువచ్చి రైతులే అమ్మకాలు సాగిస్తున్నారని చెప్పారు. ప్రతి నెల రెండో శనివారం , ఆదివారం సేంద్రియ ఉత్పత్తుల అమ్మకాలు జరుగుతాయని చెప్పారు.

(పీటీసీ, ఖమ్మం)

**<u>కేటీఆర్</u>**

రాష్ట్రం నుంచి కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు చెరో ఎనిమిది మంది ఎంపీ స్థానా లు గెలిచినా కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తేవడంలో పూర్తిగా విఫలం అయ్యారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు వి మర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్రం చెప్పినా ఇరు పార్టీల ఎంపీలు నోరు మెదపలేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను భారీగా గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఈరోజు సిర్పూర్ కాగజ్ నగర్ లో బీఆర్ ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో తారక రామారావు పాల్గొన్నారు.

(డెస్క్)

**మంత్రి జూపల్లి**

ఆర్థిక అవరోధాలు ఉన్నా అభయహస్తం హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తున్నాదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోమంత్రి నిన్న 250 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో అప్పుల భారం ఉన్నప్పటికీ దశల వారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. (పీటీసీ, నాగర్ కర్నూల్)

కిషన్ రెడ్డి

కేంద్ర మంత్రి , బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పార్టీఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు, కీలక నేతలతో హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ , వరంగల్, ఖమ్మం,నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహ రచన రూపొందించేలా ప్రచార కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు ఎవరు ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీకి సానుకూలంగా ఉన్నాయన్నారు. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందని మంత్రి కిషెన్ రెడ్డి చెప్పారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున, ప్రజలందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి , బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలియజే శారు.
PTC/HYD

హరీశ్ రావు –సంక్షేమ పథకాలు

దరఖాస్తుల పేరిట జాప్యం చేయకుండా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ సిద్దిపేట శాసనసభ్యుడు హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇందరిమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి, నిరుపేదలకు, రైతులకు బాసటగా ని లావలని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు పదే పదే దరఖాస్తుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదే తప్ప పథకాల ఫలాలను ప్రజలకు అందించడం లేదని విమర్శించారు. రేషన్

కార్డుల కోసం ఇప్పటికే ప్రజా పాలనతో పాటు కులగణన , గ్రామ సభల్లో దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు మీ సేవ కేంద్రల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు.

(డెస్క్)

మెదక్ గిరిజన గురుకులం-కలెక్టర్ రాత్రి బస

మెదక్ జిల్లాలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన , సరైన వసతులు , సౌకర్యాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాత్రి అక్కడే బస చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు , వంటగది, సరుకులు భద్రపరిచే గది , భోజనం తయారు చేసే విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేసిన కలెక్టర్ వారికి సలహాలు, సూచనలు చేశారు.

(మెదక్ జిల్లా పి టి సి)

బీజేపీ-కరీంనగర్

కేంద్ర బొగ్గు ,గనుల శాఖా మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి , కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ రోజు కరీంనగర్ పట్టణంలో పర్యటిస్తారు. ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గానికి బిజెపి బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి మద్దతుగా ఈ పార్టీ ఈ మధ్యాహ్నం కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ గ్రౌండ్ నుంచి గీతా భవన్ కూడలి వరకు పట్టభద్రుల సంకల్ప యాత్ర నిర్వహించనుంది. ఈ కార్యక్రమమంలో కేంద్రం మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ పాల్గొంటారు.

(డెస్క్)

**ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు**

ఈనెల 27న నిర్వహించనున్న పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అధికారులు, రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోసం 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిలో 6137 మంది పట్టభద్రులు, 470 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్

వేవ్స్ బోర్డు-చిరంజీవి

కేంద్రం ప్రభుత్వం ఈ ఏడాది చివర్లో ప్రపంచ ఆడియో విజువల్ , వినోద సదస్సు- వేవ్స్‌ను నిర్వహించనుంది. ఈనేపథ్యంలో దేశంలోని సినీ , ఇతర రంగాలకు చెందిన ప్రముఖులతో సలహా మండలి ఏర్పాటు చేసింది. ఇందులో సభ్యులుగా ఉన్న వారితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న రాత్రి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి సదస్సు కోసం వారి నుంచి సలహాలు , సూచనలు తీసుకున్నారు. ప్రధాన మంత్రితో వీడియో కాన్ఫరెన్స్ లో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అగ్ర నటులు చిరంజీవి పాల్గొన్నారు. సలహా మండలిలో తనకు అవకాశం కల్పించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు.

(డెస్క్)

సిరిసిల్ల-చేనేత

రాజన్న సిరిసిల్ల జిల్లా  సిరిసిల్ల  నేతన్నలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం టెస్కో ద్వారా ఇచ్చిన ఆర్డర్ల కోసం 128 చేనేత సంఘాలు ఉత్పత్తి చేసిన వస్త్రాలను ఈనెల 10 నుంచి సేకరించనున్నట్లు,  చేనేత జౌళిశాఖ ఏడీ సాగర్ తెలిపారు. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు అందించే ఏక రూప దుస్తుల కోసం స్థానికంగా ఉన్న 128 చేనేత సం ఘాలకు  65లక్షల మీటర్ల కోసం నవంబర్ లో ఆర్డర్ వచ్చిందన్నారు.
(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**సిరిసిల్ల-చికెన్ కోడిగుడ్లు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వైరస్ కారణంగా కోళ్ల మరణాలు లేవని  దీనిపై జరుగుతున్న వదంతులు నమ్మొద్దని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వి.రవీందర్ రెడ్డి తెలిపారు. మహారాష్ట్ర,  ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వైరస్ బారిన పడి లేయర్ కోళ్లు మరణిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈనేపథ్యంలోనే జిల్లాలోని  97  బ్రాయిలర్,  28  లేయర్ కోళ్ల ఫారాలను పశువైద్యులు పరిశీలించారని, ఎలాంటి మరణాలు లేవని స్పష్టం చేశారు. చికెన్ , కోడిగుడ్లను ఎలాంటి అనుమానం లేకుండా తినవచ్చని తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**నల్లగొండ- డయల్ యువర్ సైబర్ నేస్తం**

నల్లగొండ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సైబర్ క్రైమ్ సంబంధించిన సమస్యలు ,  సందేహాలు కోసం డయల్ యువర్ సైబర్ నేస్తం అనే వినూత్న కార్యక్రమం  నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఇకనుంచి ప్రతి సోమవారం ఉదయం  11  గంటల నుంచి  మధ్యాహ్నం  2  గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

(పిటిసి, నల్లగొండ)